# ఆరోగ్య పథకం కోతలను రద్దు చేయాలి-- టీఎస్ యుటిఎఫ్

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

గండీడ్ మండలం మహబూబ్ నగర్ జిల్లా ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని టిఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు, ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో....అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు హెచ్చరించారు.



# మాజీ ముఖ్య మంత్రి నీ మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితుల పై చర్చించడం జరిగింది.ముఖ్యంగా పార్టీ బలోపేతం కల్వకుర్తి నియోజకవర్గశీ లో అన్ని గ్రామాల నుండి సభ్యత్వాలు పెద్ద ఎత్తున చేపట్టాలి అన్నారు.రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు,ప్రజల అభిప్రాయాలు,స్థానిక నాయకత్వం పనితీరు,భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై కేసీఆర్ గోలి శ్రీనివాస్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం కోసం అన్ని విధాలుగా అండగా ఉంటానని గోలి శ్రీనివాస్ రెడ్డి కి హామీ ఇచ్చినట్లు సమాచారం ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీకి ఉన్న బలమైన ప్రజాభిమానం మరింత పెరిగేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా కొనసాగించాలని కేసీఆర్ సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆయన పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా బొడ్రాయి కోట మైసమ్మ ఉత్సవాలు

**బోనాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల మోతలతో మారుమోగిన గ్రామం**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి,మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ, కోట మైసమ్మ జాతర వేడుకలు రెండు రోజులు గా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడగా, చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కోట మైసమ్మ అమ్మవారికి స్థానిక సర్పంచ్,మరియు ఉప సర్పంచ్ నశీబు ఇస్తారి వార్డు సభ్యుల తో కలిసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పుల మోతలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామ యువకులు, పెద్దలు కలిసి వచ్చిన అతిథులకు ఆత్మీయ స్వాగతం పలికారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న గ్రామస్థులు కుటుంబ సుఖసంతోషాలు, పాడి పంటల సమృద్ధి, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఏడాది నిర్వహించే బొడ్రాయి కోట మైసమ్మ జాతర వెంకటాపూర్ గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. భక్తి, సంస్కృతి, సామాజిక ఐక్యతకు ఈ జాతర నిదర్శనమని వారు పేర్కొన్నారు.

వెంకటాపూర్‌లో అంగరంగ వైభవంగా బొడ్రాయి--కోట మైసమ్మ జాతర బోనాలు, పోతరాజుల విన్యాసాలతో భక్తుల సందడి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులు, భక్తులుడప్పుల మోతలు, సాంస్కృతిక ఈ కార్యక్రమంలో,స్థానిక సర్పంచ్,ఎల్లమ్మ,ఉప సర్పంచ్ నంబు ఇస్తారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు నశీబు పావని ఐలెన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్,గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



## ?నూతన హెల్త్ స్కీమ్‌పై ఉపాధ్యాయ, ఉద్యోగ లోకం ఆగ్రహం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి కె.యం.చంద్రకాంత్ జిల్లా అధ్యక్షులు టి ఎస్ సి పి ఎస్ ఈ యు మహబూబ్ నగర్ ?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ మరియు హెల్త్ కేర్ ట్రస్ట్ అమలు విధానం ప్రస్తుతం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలలో తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు దారితీసింది. ఎలాంటి ముందస్తు సమాచారం, స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా ఏకపక్షంగా ఉపాధ్యాయుల బేసిక్ పే నుండి 1.5 శాతం నిర్బంధంగా జీతాల కోత విధించడాన్ని మరియు మరోవైపు, ఈ పథకంలో సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న సాంకేతిక వివక్షపై 'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్' తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ?ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కె.యం.చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర ఐ టి సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, ఉపాధ్యక్షులు మల్లేష్ ఉమ్మడిగా పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుత విధానంలోని పలు అన్యాయమైన అంశాలను ఎండగట్టారు: మార్గదర్శకాల కరువు హెల్త్ కార్డుల మంజూరు, వాటి వినియోగంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయలేదు. ?ఆసుపత్రులతో ఒప్పందాలు శూన్యం: ఈ పథకం కింద ఏయే కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందుతుందో స్పష్టమైన జాబితా లేదు, ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి అధికారిక ఒప్పందాలు చేసుకోలేదు.?ఉద్యోగులకు ఆప్షన్ లేదు: కనీసం ఉద్యోగుల సమ్మతి (ఆప్షన్) తీసుకోకుండా, అలాగే డీడీఓ లకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించింది. ?కార్డులు ఇవ్వకుండానే కోత: కనీసం హెల్త్ కార్డులు చేతికి రాకముందే, ముందస్తుగా వేతనాల్లో 1.5% కోత విధించడం అత్యంత అన్యాయం.?ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ ఎక్కడ?: ప్రభుత్వం హెల్త్ కేర్ ట్రస్ట్‌లో తన వంతుగా జమ చేయాల్సిన 1.5% మ్యాచింగ్ గ్రాంట్ నిధులను ముందస్తుగా జమ చేయలేదు. ఒకపక్క కరువు భత్యాలు ఇవ్వకుండా, కొత్త ఊసెత్తకుండా ఇలా జీతాల్లో కోతలు పెట్టడం అక్షేపణీయం.

?సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు పొంచివున్న పెద్ద ముప్పు – 'ఇదేక్కడి వివక్ష?' ?ఈ పథకం వల్ల భవిష్యత్తులో రాష్ట్రంలోని 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఇప్పటికే రిటైర్ అయిన సుమారు 3 వేల మంది తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని 'టీఎస్‌సీపీఎస్‌ఈయూ' ఆవేదన వ్యక్తం చేసింది.?పీపీఓ నంబర్ మెలిక: సాధారణ ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్) ఉద్యోగుల తరహాలో సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నంబర్ ఉండదు. ఈ సాంకేతిక కారణాన్ని చూపుతూ రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులను ఈ ఉచిత ఆరోగ్య పథకానికి దూరం పెట్టడం సరైనది కాదు.?డబ్బులు కట్ చేసి.. కార్డులు నిలిపివేస్తారా?: సర్వీసులో ఉన్నంత కాలం ప్రతి నెల మూల వేతనం నుండి 1.5 శాతం నిధులు కట్ చేసి, రిటైర్ అయిన మరుక్షణం నుండి హెల్త్ స్కీమ్‌ను వర్తింపజేయకపోతే రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు భరోసా ఏదని సంఘం ప్రశ్నించింది.?రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గందరగోళ పరిస్థితులను అదుపు చేయాలని, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం

?కోతను నిలిపివేయాలి: ఆసుపత్రులతో అధికారిక ఒప్పందాలు కుదుర్చుకుని, పూర్తి విధివిధానాలు పారదర్శకంగా ప్రకటించిన తర్వాతే ఉద్యోగుల సమ్మతితో ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలి, అప్పటివరకు వేతన కోతలను నిలిపివేయాలి.ప్రాన్ నంబర్ ద్వారా వైద్య సేవలు: ప్రాన్ నంబర్ ద్వారా సీపీఎస్ పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యుల సమగ్ర డేటాలను ఐఎఫ్ఎంఐఎస్ మాడ్యూల్ ద్వారా సేకరించాలి. పీపీఓ నంబర్ లేనందున వారి ప్రాన్ ఐడీల ఆధారంగానే వివరాలు అప్‌లోడ్ చేసుకునేలా సాఫ్ట్‌వేర్ వెసులుబాటు కల్పించాలి. ?లింకేజ్ లేకుంటే కటింగ్స్ వద్దు: రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం వర్తింపజేయకపోతే, ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న సీపీఎస్ ఉద్యోగుల ఖాతాల నుండి కూడా ఎలాంటి డబ్బులను హెల్త్ ట్రస్ట్‌కు జమచేయవద్దని స్పష్టం చేశారు.

## ఎర్ర పోచమ్మ తల్లిని దర్శించుకున్న యఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**మండల సర్పంచుల పోరం అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలోని జై భీమ్ కాలనీ వాసులు నూతనంగా నిర్మించిన ఎర్ర పోచమ్మ తల్లి ని దర్శించుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ యస్ ఇంచార్జి, మాజీ యఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి. దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రజలందరు అష్ట ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు వర్ధిల్లాలని అన్నారు.అదేవిధంగా పడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి వార్డు నెంబర్లు శ్రీలత రాంచంద్రం బచ్చలి భాస్కర్ బత్తిని శ్రీనివాస్ దండే భాస్కర్ పనుగట్ల మనోజ్ పనుగట్ల గణేష్ హరిప్రసాన్న రెడ్డి బి ఆర్ ఉపాధ్యక్షులు గడ్డం కనకయ్య మచ్చ నర్సయ్య మచ్చ మహేష్ మచ్చ వెంకటేష్ తుర్కపల్లి అరుణ్ కుమార్ గడ్డం నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

**తీగుల్ కళ్యాణ లక్ష్మి షాదిమోభారక్ చెక్కులు పంపిణి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ సంబంధించిన లబ్ధి దారులకు గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్లో జిల్లా మంత్రి వివేక్ వెంకట స్వామి చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు మాజీ ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి,జీపీవో షాదులు ఆధ్వర్యంలో 17 చెక్కులు లబ్ధి దారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు మాట్లాడుతూ ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, రైతులకు అండగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని కొనియాడారు

**బి ఆర్ యస్ బీజేపీ పార్టీలు**

ప్రజలకు ఇన్ని సంక్షేమ ఫలాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలాగైనా అప్రతిష్ట పాలు చేద్దామని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం మరింత దగ్గర అవుతుంది అనీ ఇక ప్రతిపక్షాల మాటలు ప్రజలు రైతులు నమ్మే స్థితిలో లేకుండా పోయింది అని వారు తెలిపారు ఇంకా అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరలోనే ఈ రేవంతన్న ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు.ఇప్పటికైనా బి ఆర్ యస్ ,బీజేపీ పార్టీలు కల్లబొల్లి మాటలు ఆపి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బునారి వెంకటేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

